Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## రాయలసీమ జిల్లాలు

ఆదివారం | 23 జూన్ 2024 | పేజీలు 8

## ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన షెడ్యూల్ ఖరారు



**కుప్పం, సూర్య వాస్తవం:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పాటు కుప్పం పర్యటనకు రానున్నారు. ఈనెల 25,26 తేదీలలో ముఖ్యమంత్రి కుప్పంలో పర్యటించనున్నారు. ఈమేరకు అధికారిక ప్రకటన సీఎంఓ కార్యాలయం నుంచి వెలువడింది. మొదటిరోజు పర్యటనలో భాగంగా తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ ద్వారా స్థానిక పిఈఎస్ మెడికల్ కళాశాలకు 12:30 గంటలకు చేరుకుంటారు. అక్కడినుండి మధ్యాహ్నం కుప్పం చేరుకుని కుప్పంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. భోజన విరామం అనంతరం కుప్పం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతారు. అనంతరం పిఈఎస్ మెడికల్ కళాశాల ఆడిటోరియంకు చేరుకుని అక్కడ జిల్లా, మరియు స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కుప్పం ఆర్ అండ్ బి అతిథి భవనంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ నేతలతో సమావేశం అవుతారు. రాత్రి 8 గంటలకు కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం లోనే బస చేయనున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదయం 10 గంటలకు చిత్తూరు జిల్లా నేతలతో సమావేశమవుతారు. ఉదయం 11 గంటలకు స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించనున్నారు. అనంతరం 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శాంతిపురం మండలంలోని గుండె శెట్టిపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న హంద్రీనీవా కాలువను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించి అధికార్లకు దిశా నిర్దేశం చేయనున్నారు. సాయంత్రం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నేతలతో మరియు సమన్వయ కమిటీ క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నేతలతోనూ పార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ అధ్యక్షులు, మండల అధ్యక్షులతో సమావేశం అవుతారు. అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిఈఎస్ మెడికల్ కళాశాల హెలీపాడ్ నుండి బయలుదేరి అమరావతి వెళ్ళనున్నారు.

## సీఎంను కలసిన కాణిపాకం దేవస్థానం ఆలయ సిబ్బంది



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని వారి తనయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ని విజయవాడ ఉండవల్లి లోని క్యాంపు కార్యాలయం నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు, చిత్రపటం వేద ఆశీర్వాదం అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, కాణిపాకం దేవస్థానం ఈ.వో వెంకటేశు, దేవస్థానం మాజీ చైర్మన్ ముణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, జిల్లా మండల ముఖ్య నాయకులు అర్చకులు వేద పండితులు, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం..!

### -మానవత్వం మరచిన సర్వజన ఆసుపత్రి ఎమ్.ఎన్.ఓలు
### - ప్రథమ చికిత్సకు రోగులు వస్తే పట్టించుకోని వైనం
### - ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యపు ఎంఎన్ఓ లపై దృష్టి సారించేనా ?

**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం):** మనిషిలో మానవత్వం లేదనటానికి నిదర్శనం అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న ఎమ్.ఎన్.ఓలని చూస్తే ఇట్టే అర్థమవుతుంది. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీసం ప్రథమ చికిత్స కు తరలించేందుకు సదురు ఎమ్ఎన్వో లు నిర్లక్ష్యం వహిస్తున్నారు.వారి సొంత పనిలో నిమగ్నమై పేషెంట్ తరలింపు కు మరియు ఎమర్జెన్సీ కి వచ్చే రోగులని పట్టించుకోవడం లేదు.రోగి ఒంటరిగా నడవలేని పరిస్థితిలో వస్తే ఇక నరకమే..... రోగితో పాటు కనీసం వారి సహచరులు లేకుంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం దొరకటంకలలో కూడా జరగదు.ఆరోగ్య శాఖ అధికారులకు జిల్లా అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పేదవాడికి అనంతపురం సర్వజన మిగతా 2లో




రోగుల బంధువులే రోగులను స్ట్రక్చర్ పై తీసుకు వెళుతున్న దృశ్యం

## మాజీ ముఖ్యమంత్రికి తప్పిన ప్రమాదం

**కడప బ్యూరో సూర్య వాస్తవం:**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ లో వాహనాలు ఢీకొనడంతో తృటిలో ప్రమాదం తప్పింది. వైఎస్ జగన్ శనివారం కడప విమానాశ్రయం నుంచి పులివెందులకు వెళ్ళుతుండగా రామరాజు పల్లి వద్ద కాన్వాయ్ లో వాహనాలు ఢీ కొన్నాయి. వాహన శ్రేణిలో ఇన్నోవా వాహనాన్ని ఫైర్ ఇంజన్ వాహనం ఢీకొంది. ఎవరికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా నేడు సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటనకు ఆయన వెళ్తున్నారు. మూడు రోజులు అక్కడే ఉంటారు. రాయలసీమకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం అవుతారు. మరోవైపు శుక్రవారం అసెంబ్లీకి హాజరై ప్రమాణ స్వీకారం చేసిన జగన్మోహన్ రెడ్డి శనివారం జరిగిన స్పీకర్ ఎన్నికకు హాజరు కాకుండా పులివెందులకు విచ్చేశారు.



## బీమా సొమ్ము కోసం బామ్మర్దిని అంతమందించిన బావ

### - ప్రమాదంగా చిత్రీకరించి పోలీసులకు చిక్కిన వైనం

**చెన్నూరు, సూర్య వాస్తవం:** బీమా సొమ్ము కోసం సొంత బామ్మర్దిని అంతముందించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడు ఓ ఘనుడు, ఈ అమానవీయ సంఘటన మండల కేంద్రంలోని చెన్నూ రులో వెలుగులోకి వచ్చింది, చితకొమ్మదిన్నె సీఐ ఎస్ పి ఎస్ శంకర్ నాయక్ మిగతా 2లో



## రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు: తులసిరెడ్డి

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** బాపట్ల మండలం ఈపురుపాలెం పంచాయతీ సీతారాంపేటలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అత్యాచారం దుర్ఘటన అమానుషమని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని ఈ సంఘటన స్పష్టం చేస్తోందని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన వేంపల్లిలో మాట్లాడుతూ యువతిని విచక్షణారహితంగా కర్రలతో కొట్టి, ఒంటిపై నూలిపోగు లేకుండా చేసి అత్యాచారం చేసి చంపి రైల్వే ట్రాక్ వద్ద పడేయడం బాధాకరమని ఆవేదన చెందారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, అసాంఘిక శక్తులు పెట్రేగిపోతున్నాయన్నారు. వాటిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని కోరారు.



## ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన ఎమ్మెల్యే చింతకాయల



**కడప సూర్య వాస్తవం:** అయ్యన్నపాత్రుడును కలిసి శుభాకాంక్షలు తెలిపిన కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్లా మంగళగిరిలో రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడు ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు అరిఫుల్లా ను అభినందించారు. అందరూ కలిసికట్టుగాగా పనిచేసినందున ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇంతటి ఘన విజయం వచ్చిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా అరిఫుల్లా మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్న పాత్రుడు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఐదు సార్లు రాష్ట్ర మంత్రిగా, ఒకసారి పార్లమెంట్ సభ్యునిగా రాష్ట్రంలో సీనియర్ రాజకీయ నేతగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు ఆయన అనుభవం సమర్థత చూసి కష్టకాలంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే స్పీకర్ పదవి ఎంతో పవిత్రమైనదిగా భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు స్పీకర్ పదవికే అయ్యన్నపాత్రుడు వన్నె తెస్తారని ఆయన తెలిపారు అరిఫుల్లా తో పాటు స్థానిక ఖురేషి సంక్షేమ సంఘము కార్యకర్తలు వున్నారు.

## ప్రతి దేవాలయం మసీదు చర్చిలు వైద్య శిబిరాలుగా ప్రజలకు సేవ చేయాలి

**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం)** హిందూపురంలో ఉచిత మెడికల్ క్యాంప్ హిందూ పురం త్యాగరాజనగర్ (గుడ్డు) సీతారామాంజనేయ స్వామి దేవాలయం కళ్యాణ మండపంలో 22-06-2024 శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటలవరకు సామాజిక సేవకుడు అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్



ఫారూక్ ఖాన్ అధ్యక్షతన సీతారామాంజనేయ స్వామి దేవాలయం మరియు కళ్యాణ మండపం హిందూపురం త్యాగరాజ నగర్లో కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథు లుగా యాగ క్షత్రియ సాధు చెట్టి సంఘం అధ్యక్షులు జేఈ. వెంకట స్వామి ఆర్య కటిక సంఘం నర్సోజీ రావు. బ్రాహ్మణ సంఘం కల్లూరు రాఘవేంద్ర రావు. ముస్లిం మత సంఘాలు ముతవల్లీ అన్సార్. ఉబెదుల్లా హుసేన్. ఇదరీస్. మౌలానా రిజాఉర్ రహమాన్. మౌలానా సాజిద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు సామాజిక సేవకుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల వారికి ధన్యవాదములు తెలుపుతూ ఇక ముందుకు కూడా మెడికల్ క్యాంపులు సామాజిక సేవలు కొనసాగించాలని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల బెంగళూరు వైద్యులు దాదాపు 200 మంది ని దాదాపు ఐదు వేల రూపాయల ఎకో. ఈసీజీ. కార్డియా ఫిట్ నెస్. బీపీ షుగర్. రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు 20 మందిని బెంగళూరు సప్తగిరి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఇతర పరీక్షలకు రెఫర్ చేశారు నాయి బ్రాహ్మణ సంఘం. మరియు పుర ప్రముఖులు సీతారామాంజనేయ స్వామి దేవాలయం కార్యవర్గం సప్తగిరి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్లకు సిబ్బందికి సన్మానించారు ఈ కార్యక్రమం నాయి బ్రాహ్మణ సంఘం పుర ప్రముఖులు సామాజిక సేవకులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రత్యేక ప్రవేశ దర్శనం కొరకు దళారులను సంప్రదించొద్దు : భక్తులకు టీటీడీ విజ్ఞప్తి

**తిరుమల సూర్య వాస్తవం:** కొన్ని వాట్స్అప్ గ్రూపులలో తిరుమల దర్శనానికి సంబంధించి అధిక ధరలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు పొంద వచ్చునని కొంతమంది వారి ఫోన్ నంబర్లతో కూడిన సమాచారం సర్కులేట్ అవుతున్నది. వాస్తవానికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి టీటీడీ వెబ్సైట్ ద్వారానే కాకుండా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన టూరిజం విభాగాలకు కొంత టికెట్ల కేటాయింపు జరిగింది. భక్తులు ఎవరైనా సంబంధిత టూరిజం ద్వారా ఈ టిక్కెట్లను పొందే సౌకర్యం ఉన్నది. టూరిజం ద్వారా రావాలి అనుకొనే భక్తులు, దళారీ ల ద్వారా కాకుండా నేరుగా రాష్ట్ర టూరిజం వెబ్సైట్ ద్వారా కూడా దర్శనం ప్యాకేజీ టికెట్స్ పొందే అవకాశం వుందని టీటీడీ తెలిపింది. అయితే కొందరు దళారులు అమాయకులను తాము సదరు టూరిజం వెబ్సైట్ ద్వారా మీకు టిక్కెట్లు బుక్ చేసి ఇస్తామని ఇందుకుగాను ధర ఎక్కువ అవుతుందని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల బుకింగ్ లో అమాయకులైన భక్తులను మోసగిస్తున్న దళారులపై టిటిడి విజిలెన్స్ విభాగము కఠిన చర్యలు తీసుకుంటుందని అంతేకాకుండా ఇటువంటి దళారుల మాటి నమ్మి మోసపోవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# కన్నతండ్రే కాల యముడయ్యాడు

- నార్పల్లో చిన్నారి పావని హత్య చేసింది తండ్రే
- నా భార్యకు వివాహేతర సంబంధాలు ఉన్నాయి
- పావని కూడా నాకు పుట్టలేదనిపిస్తుంది
- నా భార్య ఆధిపత్యాన్ని సహించలేకపోయా
- పోలీస్ విచారణలో పావని తండ్రి గణేష్



**నార్పల సూర్య వాస్తవం:** కన్నతండ్రి కన్న కూతుర్ని కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రి ఆ పాప పాలిట కాలయముడు గా మారి కడతేర్చిన వైనం.. ఆరేళ్ల పసిపాపను హత్య చేసి, నార్పల బస్టాండ్ సమీపం




లోని బావిలో పడేవేసిన సంఘటనశనివారం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఏకంగా జిల్లా ఎస్పీ గౌతమి శాలి మండల కేంద్రమైన నార్పలకు వచ్చి దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించారు. పసిపాప పావనిని హత్య చేసింది ఆ అమ్మాయి తండ్రి గణేష్ గా పోలీస్ విచారణలో వెల్లడింది. దీంతో గణేష్ ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా చిన్నారి పావని తనకు పుట్టలేదని, తన భార్య వివాహేతర సంబంధంతో ఈ చిన్నారికి జన్మనిచ్చినట్లు గణేష్ అనుమానం వ్యక్తం చేశాడు. రోజురోజుకు అనుమానం పెనుభూతమై ముక్కుపచ్చలారని పావనిని హత్య చేసినట్లు తెలుస్తుంది. తన భార్యకు ఇతరులతో వివాహేతర సంబంధం ఉందని గణేష్ పోలీస్ విచారణ లో తెలిపాడు. అదిగాక బడిలోచేర్పించే దగ్గర నుండి, ప్రతి విషయంలోనూ తన భార్య పెత్తనాన్ని సహించలేకపోయానని గణేష్ వివరించాడు. ఈనెల 20న నార్పల కొత్త బస్టాండ్ కాలనీ సమీపంలో పావని అంగడి కని వెళ్లి తిరిగి రాలేదని ఎవరో అగంతకులు ఎత్తుకుపోయినట్లు గణేష్ నార్పల పోలీసులకు ఫిర్యాదు చేశాడు .ఈ విషయంపై ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్పీ గౌతమి శాలిని డిఎస్పి వెంకట శివారెడ్డి, సింగనమల సీఐ శ్రీధర్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాల తో దర్యాప్తుకు పూనుకున్నాడు. ఈ దర్యాప్తులో భాగంగాపోలీసులు నార్పల లోని వ్యవసాయ బావులు ఇతర ప్రదేశాలను పరిశీలించే ప్రయత్నంలో భాగంగా నార్పల కొత్త బస్టాండ్ సమీపంలోఉన్న గుడ్ల బావి దగ్గర పావని తండ్రి గణేష్ శనివారంఉదయం అనుమానంతో సంచరిస్తూ పోలీసులను చూచి పారిపోతుండడంతో నిందితున్ని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఈడిగా గణేష్ తన కూతుర్ని తానే బావిలో తోసి చంపి వేసినట్లు ఒప్పుకున్నట్లు విలేకరుల సమావేశంలో పోలీసులు వెల్లడించారు. నార్పలకు చెందిన ఈడిగ గణేష్ సోమలదొడ్డి గ్రామానికి చెందిన అమలతో వివాహం జరిగింది. మొదటి కూతురు పావని రెండోవాడు మగసంతానం. గణేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. భార్యపై అనుమానంతో కూతురు పావనీ నీ అంబేడ్కర్ కాలనీలోని బడి నుంచి గురువారం3.30గంటలకు తీసుకెళ్ళి బావిలో తోచివేసి పావని కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్పీ గౌతమి శాలి గురువారం రాత్రి స్వయంగా వచ్చిపావని కుటుంబసభ్యులతో మాట్లాడి భరోసా కల్పించారు. ఐతే శనివారం చిన్నారి పావని శవంగా బావిలో తేలడంతో తల్లి అమలతోపాటు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కేసును తెల్చడంలో ఎస్ఐ రాజశేఖరరెడ్డిని సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. గణేష్ కు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ శ్రీధర్ గౌడ్ తెలిపారు.

## అంత మా ఇష్టం

**(మొదటి పేజీ తరువాయి)**ఆస్పత్రిలో వైద్యం అందే పరిస్థితి కనబడటం లేదు. ఆ శాఖ అధికారులే ఫిర్యాదుల్ని పట్టించుకోక పోతే మరి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక రోగులు ,వారి తరఫు బంధువులు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఎంఎన్ఓల నిర్లక్ష్య పోకడలకు చరమగీతం పాడాలనీ బాధ్యతలు, మానవత్వాన్ని మరిచి విదుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో అటువంటి వారిపై దృష్టి సారించి ఇలాంటి వారిపై తగు చర్యలు



## బీమా సొమ్ము కోసం బామ్మర్దిని అంతమందించిన బావ

**(మొదటి పేజీ తరువాయి)**తెలిపిన వివరాలకు మేరకు మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన భూమిరెడ్డి నారాయణరెడ్డి వయసు(38) సంవత్స రాలు తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు, ఈ క్రమంలో కొన్ని ఏళ్ల క్రితం తన సోదరిని చెన్నూరు కు చెందిన బాల గురవి రెడ్డి కుమారుడు అయిన పాత కుంట బాల గురు ప్రసాద్ రెడ్డికి ఇచ్చి వివాహం చేశారని తెలిపారు, అయితే కుటుంబ సమస్య వల్ల భూమిరెడ్డి నారాయణరెడ్డి మద్యానికి బానిస వివాహం కూడా చేసుకోలేదన్నారు, నారాయణరెడ్డి ఉన్న స్థితిని గమనించిన తన బావ బాల గురుప్రసాద్ రెడ్డి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 12.5 లక్షలకు రెండు బీమా పాలసీలు చేయించడం జరిగిందన్నారు, ఈ పాలసీలకు నామీనీగా తన భార్య పేరు పెట్టుకోవడం జరిగిందన్నారు, కాగా ఈ పాలసీల కోసమే తన బామ్మర్ది నారాయణరెడ్డిని అంతం మొందించాలనే దుర్మార్గపు ఆలోచన గురు ప్రసాద్ రెడ్డికి రావడంతో ఈనెల 18వ తేదీ బుధవారం రాత్రి తన బామ్మర్ది నారాయణరెడ్డిని చెన్నూరు శివారులోనికి రప్పించి మద్యం బాగా తాగించడం జరిగిందన్నారు, మద్యం మత్తులో ఉన్న తన బామ్మర్ది నారాయణరెడ్డి తలపై పెద్ద దిమ్మెతో మోది హతమార్చడం జరిగిందని తెలిపారు, అలాగే మృతదేహాన్ని కడప- కర్నూలు జాతీయ రహదారి (విద్యుత్ సబ్‌స్టేషన్) సామాజిక ఆరోగ్య కేంద్రం సమీపంలోని రోడ్డుపై పడేసి ఇంటికి వెళ్ళిపోయాడని తెలిపారు, రాత్రి వేళ కాబట్టి పలు వాహనాలు మృతదేహం పై వెళ్లడంతో మృతదేహం చీద్రమైపోయింది అన్నారు, విషయం తెలుసుకున్న సమీప టోల్‌ప్లాజా వాహన సిబ్బంది గుర్తించి మృతుడు వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా సమాచారాన్ని మృతుని కుటుంబ సభ్యులకు తెలియపరచడం జరిగిందన్నారు, నిందితుడు బాల గురు ప్రసాద్ రెడ్డి ఏమీ తెలియనట్లు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి తన బామ్మర్దిని గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, దీంతో పోలీసులు కూడా రోడ్డు ప్రమాద కేసుని నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు.

మృతుడు నారాయణ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించే సమయంలో బావ బాల గురు ప్రసాద్ రెడ్డి ప్రవర్తనలో తేడా గమనించిన బంధువులు స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వడం జరిగిందన్నారు, దీంతో పోలీసులు బాల గురుప్రసాద్ రెడ్డి అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించడంతో తానే తన బామ్మర్దిని హత్య చేసినట్లు అంగీకరించడం జరిగిందన్నారు, ముద్దాయి బాల గురు ప్రసాద్ రెడ్డిని హత్య కేసు నేరం102/2024, 302గా నమోదు చేసి కోర్టుకు హాజరపరచగా శనివారం 12 గంటలకు ముద్దాయిని న్యాయమూర్తి రిమాండ్ కు పంపినట్లు సీఐ ఎస్ పి ఎస్ శంకర్ నాయక్ తెలిపారు.

# వైసిపి ప్రభుత్వంలో ముస్లిమైనార్టీలకు శఠ గోపం

**-ఏపిఆర్‌డిసి మాజీ స్టేట్ డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష**



**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ మంత్రి ఎంఎండి ఫరూక్ విజయవాడ యందలి సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది...ఈ సందర్భంగా విదేశీ విద్యా కానుక పథకానికి శ్రీ ఏపీజే అబ్దుల్ కలాం పేరుపెట్టడం మన భారతదేశానికి గర్వకారణమని రాజంపేట తెలుగుదేశం పార్టీ మాజీ స్టేట్ డైరెక్టర్ రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష ఇది సంతోషదగ్గ పరిణామం అని అన్నారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలు చదువుకోకుండా వారి శాతము చదువుకున్న వారిలో చాలా తక్కువ శాతం అన్నారు.. అందువల్ల మైనార్టీల చదువులో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం 2014 ఏర్పాటు చేసినప్పుడు విదేశీ విద్యా కానుకను అవలంబించన్నారు.. ఈ పాలసీ గత వైయస్సార్ ప్రభుత్వము ఈ పథకాన్ని తూట్లు పొడిచింది అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం విజయ దుందుభి మురగించిందన్నారు.తెలుగు దేశం పార్టీ తరపున గెలిచిన ఎన్ఎండి ఫరూక్ మంత్రి అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు ..ఈ సందర్భంగా మినిస్టర్ ఫరూక్ మాట్లాడుతూ విదేశీ విద్యా కానుక ని ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆ మహనీయుడి సేవలను మంత్రి కొనియారడం మహా సంతోషదాయకమని గుల్జార్ భాష తెలియజేశారు.

# ఫిజియోథెరపీపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన



**ఖాజీపేట సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన ఖాజీపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం రోజున హైదరాబాద్ కు చెందిన నిజాం ఫిజియో థెరపీ మెడికల్ క్యాంపుకు చెందిన ఫిజియోథెరపిస్టు లు రమేష్ వెంకట రమణలు ఖాజీపేట మండలంలోని అన్ని పాఠశాలల్లో ని ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖాజీపేట మండలం విద్యాశాఖ అధికారులు నాగస్వర్ణ లత సత్య నాగరాజులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు లు రమేష్ వెంకటరమణ లు మాట్లాడుతూ తలనొప్పి మెడ నొప్పి వెన్నునొప్పి భుజాలు నొప్పి పెరాలసిస్ వంటి వాటికి ఎటువంటి వ్యాయామం అవసరమో అంతేకాకుండా మొబైల్ వాడడం వలన జరిగే నష్టాలు గురించి అటువంటి విషయాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర సిబ్బంది అనురాధ, నిర్మల, రాణి, సిఆర్పి ఆశీర్వాదం, ఎంఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలలో కండిషన్, ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ

**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం)** ఎస్ఎఫ్ఐవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో ఉన్న ఆర్టీవో కరుణసాగర్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో స్కూలు బస్సులు సరైన కండిషన్ మరియు ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థులు ప్రాణాలతో చలగాటం ఆడుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలపైనా చర్యలు తీసుకోవాలి అదేవిధంగా పరిమితి మించి విద్యార్థులను స్కూల్ బస్సులో ప్రయాణం చేపిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రతి బస్సుకి డ్రైవర్ తో పాటు క్లీనర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చూడాలని నిబంధనకు విరుద్ధంగా బస్సులు నడిపిన వారి పైన శాఖ పురమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఎస్ఎఫ్ఐ నాయకులు జై చంద్ర చంద్రశేఖర్ జస్వంత్ హుసేన్ అఫ్రీద్ హుస్సేన్ విక్రమ్ సురేష్ పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన షెడ్యూల్ ఖరారు





**చిత్తూరు, సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు తొలుత రెండు రోజుల కుప్పం పర్యటనకు రానున్నారు. ఈనెల 25,26 తేదీలలో ముఖ్యమంత్రి కుప్పంలో పర్యటించనున్నారు. ఈమేరకు అధికారిక ప్రకటన సీఎంఓ కార్యాలయం నుంచి వెలువడింది. మొదటిరోజు పర్యటనలో భాగంగా తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ ద్వారా స్థానిక పిఎస్ మెడికల్ కళాశాలకు 12:30 గంటలకు చేరుకుంటారు. అక్కడినుండి మధ్యాహ్నం కుప్పం చేరుకుని కుప్పంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తారు. అనంతరం కుప్పం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతారు. అనంతరం పిఎస్ మెడికల్ కళాశాలకు చేరుకుని అక్కడ జిల్లా, మరియు స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కుప్పం ఆర్ అండ్ బి అతిథి భవనంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ నేతలతో సమావేశం అవుతారు. రాత్రి 8 గంటలకు కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం లోనే బస చేయనున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదయం 10 గంటలకు చిత్తూరు జిల్లా నేతలతో సమావేశమవుతారు. ఉదయం 11 గంటలకు స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించనున్నారు. అనంతరం 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శాంతిపురం మండలంలోని జల్లిగానిపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న హంద్రీనీవా కాలువను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించనున్నారు. సాయంత్రం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు నియోజకవర్గంలోని రాష్ట్ర జిల్లా నియోజకవర్గ స్థాయి నేతలతో మరియు సమన్వయ కమిటీ క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నేతలతోనూ పార్టీ సర్పంచ్లు ఎంపీటీసీలు పంచాయతీ అధ్యక్షులు మండల అధ్యక్షులతో సమావేశం అవుతారు. అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిఎస్ మెడికల్ కళాశాల హెలీపాడ్ నుండి బయలుదేరి వెళ్ళనున్నారు.

**హంద్రీనీవా కాలువను పరిశీలించిన ఆర్డీఓ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండవ రోజు శాంతిపురం మండల పరిధిలోని జల్లిగానిపల్లి వద్ద ఉన్న హంద్రీనీవా కాలువ కెనాల్ ను పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ కాలువ వద్ద ఉన్న ప్రస్తుత పరిస్థితిని ఆర్డిఓ శివయ్య హంద్రీనీవా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సురేష్,చోక్లానాయక్ తదితరులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ కాలువ వద్ద పేరుకు పోయిన చెట్లను, చెత్తాచెదారాన్ని తొలగించాలని ఆర్డీవో శివయ్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వీఆర్వో యోగానంద్,ఆది మూర్తి,నేతలు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాతో ఏఒక్కరూ బాధపడకుండా చర్యలు తీసుకోవాలి

**- క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం):** జిల్లాలో డయేరియాతో ఏ ఒక్కరూ బాధపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డయేరియాపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి ఆయా శాఖల జిల్లా అధికారులు వారి శాఖల పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. డయేరియాపై అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు డయేరియా ప్రభావం, ముందస్తు జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై స్టాప్ డయేరియా క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. పిల్లలకు డయేరియా సోకకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు నీటి పరిశుభ్రత, నీటి కాలుష్యం, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి డయేరియా కేసులు అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. డయేరియాని అరికట్టేందుకు జిల్లాస్థాయిలో మున్సిపల్ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈవో, డిఎంహెచ్ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిసిహెచ్ఎస్, ఇతర జిల్లా అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మెడికల్ అధికారులు అందరూ అనునిత్యం అప్రమత్తంగా ఉండి డయారియా కేసులు, నీటి కాలుష్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మెడికల్ అధికారులకు డయారియా గురించి అవగాహన కలిగేలా, జాగ్రత్త చర్యల గురించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డిఐఓని ఆదేశించారు. పీహెచ్సీలు, సిహెచ్సిలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్ల స్టాక్ అందుబాటులో ఉంచేలా చెక్ చేయాలన్నారు. డయారియాని అరికట్టేందుకు దశలవారీగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులపై మూత వేసేలా చూడాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జాతరలు, పెద్ద సంఖ్యలో సమావేశాలు నిర్వహించే స్థలాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పన చూసుకోవాలని సూచించారు. డయేరియా సోకకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వేచేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మెడికల్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు వేడి నీళ్లు కాచి తాగే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిపిఓ ప్రభాకర్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పీవిఎస్ఎన్ మూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డిఐఓ యుగంధర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూదన్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మైడ్స్ డిడి నాగయ్య, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చాపాడు వైద్యాధికారి, డాక్టర్ రాజేష్ కుమార్**

**మైదుకూరు సూర్యవాస్తవం :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చాపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివి బాలికల కాలేజీ లో, అలాగే నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని నక్కలదిన్నె గ్రామంలో అప్పర్ ప్రైమరీ పాఠశాలలో డాక్టర్, రాజేష్ కుమార్, డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసు గార్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు యోగాసనాలు ప్రదర్శించి యోగ వ్యాయామం యొక్క ప్రాముఖ్యత ఆరోగ్యంపై సూచనలు సలహాలు తెలుపడం జరిగింది. మనసును పరమాత్మతో జోడిస్తూ శరీరానికి సాత్విక ఆహారాన్ని సరైన వ్యాయామాన్ని తగినంత విశ్రాంతినిస్తూ సంబంధాలతో ప్రేమ క్షమా దయ సామరస్యతను కలిగి ఉంటూ కర్మలోని నిమిత్తంగా సమర్పణ భావంతో ఉంటూ సదా ఆనంద స్థితిని అనుభూతి చెందుతూ సమతుల్య జీవితాన్ని అందించేందుకు సాటిలేని మేటి సాధనే యోగ అని యోగా అనే పదం సంస్కృతం నుంచి పుట్టిందని అప్పట్లో దీన్ని యూజ్ అనే వారిని కాలక్రమైనా ఇది యోగా గా మారింది దీని అర్థం ఏకం చేయడం లేదా ఒకే దగ్గరకు చేర్చడం అంటే మనసు శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాధనం బరువులు ఎత్తకుండా పరుగులు పెట్టకుండా చేసే వ్యాయామం యోగాని యోగ ఆరోగ్యాన్ని పెంపొందింప చేస్తుందని యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలనియోగాలో యమ నియమ ఆసన ప్రణాసన ధ్యాన ప్రత్యామ్నాయ సమాధి కార్యరచన ద్వారా నిమిత్తమై ఉంటుందని శరీర శుద్ధిక్రియలలో మౌలిక ప్రార్థన విశుద్ధ చక్ర ఉచ్చారణ స్థల శుద్ధి బుద్ధి మరియు ధృతి శక్తి వికాస్ స్మరణ శక్తి వికాస్ మేధో శక్తి వికాసం నేత్ర శక్తి చెవి మరియు చక్కెర శక్తి వికాసం మెడశక్తి సంపూర్ణ జలశక్తి అలాగే పద్మాసము ఓంకారం లాంటి సూర్య



నమస్కార స్థితి వజ్రాసనం శవాసనం నాసిక ముద్ర కపాలపాతి జలనేతి వికాస్ సూత్ర నేతి వికాస్ మోహనశక్తి వికాస్ అర్థ కటిక చక్రాసన్ పాదహస్తాసం అర్థ చక్రాసన్ త్రికోణాసన్ పరివర్త త్రికోణసం నమస్కారసం పాదగటికాసం చిన్ముద్ర శ్వాస నిశ్వాస క్రియలతో యోగ ఆసనాల ద్వారా మనిషి ఆరోగ్యమే మహాభాగ్యంగా ఉంటాడని సనాతనంలో ఋషులు మహామునులు ధ్యానంలో ఉంటూ దైవాత్మ జ్ఞానాన్ని పొందడం జరిగిందని మనసు మనిషిని నియంత్రించినప్పుడు అది భోగం బంధం కానీ మనిషి మనసు అదుపులో ఉంచుకుంటే అది యోగాని శ్వాస మీద ధ్యాస నీకై నువ్వు చేసే అన్వేషణ మానసిక ప్రశాంతతకు నెలవు ఎంతటి క్లిష్టమైన పరిస్థితిని ఎదురైనా తట్టుకునే ఆత్మైర్యం నీ సొంతమవుతుందని ఒత్తిడి దూరం చేసి మానసిక ఆనందాన్ని శారీరకంగా దృఢంగా మార్చే దివ్య ఔషధమే యోగాని ఆరోగ్యానికి మించిన ఆనందం లేదు రోజు కాసేపు యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి అని డాక్టర్ రాజేష్ కుమార్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి రవిశంకర్, కెజిబివి ప్రిన్సిపాల్ నాగలక్షుమ్మ,జెడ్ పి హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్,మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, సిహెచ్ఓ మహాదేవ్ యాదవ్, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి, ఉపాధ్యాయులు,యంఎల్ హెచ్ పి లు, ఏ యన్ యం లు, ఆశా కార్యకర్తలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



**మైదుకూరు సూర్యవాస్తవం** : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలొ తెలియజేశారు. పతంజలి మహర్షి సూచించిన యోగ - విశిష్టతను ఔన్నత్యాన్ని వివరించారు. భారతదేశ జాతీయ వారసత్వ సంపద అయిన యోగ ని ఇతర ప్రపంచ దేశాలు అనుసరించడం అభినంద నీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి తెలియజేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ యోగను ప్రపంచ దేశాల అనుసరించుటకు చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థి దశ నుండి ప్రతిరోజు యోగ సాధన



చేయడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసము, సానుకూల దృక్పథం లాంటి అనేక ఉన్నత లక్షణాలు పెంపొంది జీవితంలో ఉన్నతంగా రాణించగలరని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ అధ్యాపకులు విద్యార్థుల చేత కొన్ని యోగాసనాలను చేయించి వాటి విశిష్టతను తెలియజేశారు. అలాగే ఆంగ్ల అధ్యాపకులు రాధా రామ్ మాట్లాడుతూ ప్రాణాయామ విశిష్టతను తెలియజేసి ప్రతిరోజు ఎలా ప్రణాయమం చేయాలో విద్యార్థులచే చేసి చూపించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి అధ్యాపక సిబ్బంది రామేశ్వర్ రెడ్డి అనురాధ నరసింహారావు, నవ నీశ్వర్ రెడ్డి, అయ్యవారు రెడ్డి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

**మైదుకూరు సూర్యవస్తవం :** మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం చాపాడు మండలం భారతీయ జనతా పార్టీ జిల్లా ఆదేశాల మేరకు చాపాడు మండలంలోని గాయత్రి హైస్కూల్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా కడప జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచనూర్ సుబ్బారాయుడు పాల్గొనడం జరిగింది అలాగే భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించి చాపాడు మండలంలోని గాయత్రి హై స్కూల్ నందు స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే యోగా ఆసనాలుచేయడంజరిగినదిఈయొక్క కార్యక్రమంలో పులివెందులఅసెంబ్లీకన్వీనర్మహేశ్వర్ రెడ్డి కందుల మురళి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కిసాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య కిసాన్ మోర్చామండలప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు సుబ్బరామిరెడ్డి లింగం దిన్నె చిన్న గోపాల్ రెడ్డి బిజెపి కార్యకర్తలు చి పాడు శీనయ్యతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు ఆహార పట్టాలు పంపిణీ

**ఫస్ట్ చైర్మన్ ఏపీ శివ, జాన్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ - కీర్తిశేషులు సుంకర కొండయ్య జ్ఞాపకార్థంగా నిరాశ్రయులకు ఆహారం పంపిణీ**

**మైదుకూరు సూర్యవాస్తవం :**

మైదుకూరులోని ఉత్సలవరం గ్రామానికి చెందిన కీర్తిశేషులుసుంకరకొండయ్య జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యుల సహకారంతో బిర్యానీ పొట్లాలు మైదుకూరు లోని నిరాశ్రయులకు ఆహారం పంపిణీ చేయడం జరిగింది.శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ, జాన్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్‌కి ఫోన్ ద్వారాసమాచారం అందించి నందుకు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ మైదుకూరులో అనేక కార్యక్రమాల ద్వారా సమాజసేవలో భాగంగా ముందు వెళ్తుందని ఎక్కడైనా ఆహారం మిగిలి ఉన్న సమాచారం తెలియజేస్తే రోడ్ల పైన ఉన్న నిరాశ్రయులకు మరియు అనాథ ఆశ్రమాలకు వారి కుటుంబం పేరుతో వారికి పంపిణీ చేయడం జరుగుతుందని జీవకోటి



ఆకలితో అలమటిస్తుందని వీలైనంతవరకు సహాయం చేయడంలో ముం దడుగు వేయాలని అలాగే వేస్ట్ పండ్లు కూరగా యలు దాన ఉన్న సమాచారం అందిస్తే మూగజీ వాలకు ఆహారం తీర్చే వాళ్ళం అవుతామని సమా చారం అందివ్వడానికి 770 2936047, 79010 60708 ఈ నెంబర్లకు వివరాలు అందించగలరని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుంకరమధుసూదన్ పాల్గొనడం జరిగింది.

# మాచుపల్లి పెన్నానది నుంచి రాత్రి వేళల్లో జోరుగా ఇసుక అక్రమ రవాణా

**సిద్దవటం సూర్యవాస్తవం :** సిద్దవటం మండలంలోని మాచుపల్లి పెన్నానదిలో రోడ్డును ఏర్పాటు చేసుకుని కొందరు రాత్రి వేళల్లో జోరుగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుటున్నట్లు స్థానికులు తెలిపారు. రాత్రి వేళల్లో అయితే తమకు అడ్డు అదుపు ఉండదని, అధికారులు కూడా అందుబాటులో ఉండరని వారు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. ఇసుకను తరలించే ప్రక్రియలో ఇటు మూలపల్లి నుంచి అటు బండికనుమ వరకు దారి వెంబడి సమాచారం ఇచ్చేందుకు అక్కడక్కడా పైలెట్ లను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. అధికారులు రాత్రి వేళల్లో మాచుపల్లి పెన్నానది నుంచి జరిగే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కారు టైర్ పేలి నలుగురికి తీవ్రగాయాలు

**పూతలపట్టు సూర్యవాస్తవం:** పూతలపట్టు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తమిళనాడు రాష్ట్రం తిరుపూర్ జిల్లా ఉడుమాల్ పెటైకి చెందిన కరుణాకరన్, లావణ్య, సదాశివన్, నందిని కారులో తిరుమల దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణమయ్యారు. తిరుమల డైరీ వద్ద కారు టైరు పేలి ఎదురుగా ఉన్న ఫోల్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించగా శుక్రవారం వేలూరు సిఎంసి కి పంపారు.

# నేడు స్కాలర్షిప్‌ల పంపిణీ

**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు బుశెట్టి కళ్యాణ మండపం నందు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సి.వి. యస్. గ్రూప్ ఆఫ్ కంపెనీస్ %ు% సి.వి.యస్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ప్రొదటూరు పట్టణంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి ప్రముఖుల చేతుల మీదుగా స్కాలర్షిప్ పంపిణీ చేయ నున్నానని ఆదరణ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 24న మండల సర్వసభ్య సమావేశం

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం :** ఈనెల 24వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏవో గురు ప్రసాద్ తెలిపారు.ఈ సమావేశానికి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.ఎంపీపీ,జడ్పిటిసి,ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

# పేద ముస్లిం వధువు వివాహానికి బీరువా వితరణ

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పేద ముస్లిం వధువు వివాహానికి శనివారం నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో బీరువా వితరణగా అందజేశామని నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తెలిపారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ఒక్కగానొక్క కుమార్తె పెళ్ళి చేయడానికి ఎన్నో యిబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి చేదుడుగా ఈ కార్యక్రమం నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్.మల్లికార్జున, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), షేక్ మొహిద్దిన్, గంగుల కృష్ణచైతన్యరెడ్డి, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్‌ని కలిసిన పరిటాల శ్రీరామ్

నారా లోకేష్ విద్య, ఐటీ శాఖలకు వన్నె తెస్తారు – ఆయన ఓవైపు మంత్రిగా, మరోవైపు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తారు

ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు– లోకేష్‌కు సన్మానం చేసే ప్రయత్నం చేయగా.. ఆయనే తిరిగి పరిటాల శ్రీరామ్‌కు సన్మానం



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) :** మంత్రి నారా లోకేష్ కు కేటాయించిన విద్య.. ఐటీ.. ఎలక్ట్రానిక్స్.. ఆర్‌టీజీ శాఖలకు వన్నె తెచ్చే విధంగా ఆయన పని చేస్తారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ని కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో లోకేష్ కు సన్మానం చేసేందుకు పరిటాల శ్రీరామ్ శాలువా కప్పేందుకు ప్రయత్నించగా.. లోకేష్ తిరిగి పరిటాల శ్రీరామ్ కే శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. రెండు నియోజకవర్గాల్లో మంచి మెజార్టీ రావడంపై లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో నారా లోకేష్ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు.. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కీలకమైన విద్య ఐటీ శాఖలు నారా లోకేష్ కు అప్పగించడం శుభ పరిణామం అన్నారు. ఆయన విద్య, ఐటీ శాఖలో కీలక మార్పులు తీసుకొస్తారని.. కచ్చితంగా యువత భవిష్యత్తు మార్చే విధంగా అడుగులు వేస్తారని అన్నారు. మరోవైపు పార్టీని కూడా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారని... పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి లోకేష్ ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని శ్రీరామ్ అన్నారు....

# పచ్చదనంతోనే పర్యావరణ సమతౌల్యం

సమగ్ర శిక్ష ఏపీసీ వైఖోమ్ నిదియా దేవి



**అనంతపురం టౌన్ ( సూర్య వాస్తవం) :** విరివిగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం అభివృద్ధి చెంది పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త వైఖోమ్ నిదియాదేవి అభిప్రాయపడ్డారు. స్థానిక సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏపీ సి ఆధ్వర్యంలో సమకశిక్ష ఉద్యోగులు మొక్కలు నాటారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లాంటి కరువు జిల్లాలలో విరివిగా మొక్కలు పెంచడమే సమస్యకు పరిష్కారం అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల్లో చెట్ల పెంపకం పట్ల చైతన్యాన్ని ఆసక్తిని పెంపొందించాలన్నారు. నీడనిచ్చి పచ్చదనాన్ని పెంపొందించే మొక్కలతోపాటు పశు పక్షాధులకు ఫలాలను అందించే వృక్షాలను కూడా నాటాలన్నారు. సమగ్ర శిక్ష కార్యాలయ ప్రాంగణంలో శనివారం 50 కి పైగా మొక్కలను నాటారు. చింత, వేప, సీతాఫలం, నేరేడు, కానుగ తదితర 50 కి పైగా మొక్కలు నాటి వాటికి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీసితోపాటు సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాసంస్థ 14వ వార్షికోత్సవం సందర్భంగా మోరే లక్ష్మణరావుకు సన్మానం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** గాజులపల్లె పెద్ద సుబ్బయ్య మరియు పెద్ద సుబ్బమ్మ సేవాసంస్థ 14 వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావున్ సంస్థ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవలో దివంగత గాజులపల్లె పెద్ద సుబ్బయ్య మరియు పెద్ద సుబ్బమ్మ సేవాసంస్థ 14 సంవత్సరాలు పూర్తి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉచిత త్రాగు నీరు అందించడం,1వ తారీఖున అంధులకు 200/– పించన్ ఇవ్వడం, ప్రతి సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులకు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వారికి నగదు బహుమానం ఇచ్చి ప్రోత్సహించడం ఇలా ఎన్నో వారి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందకరమన్నారు

# పౌరసరఫరాల గోదామును తనిఖీ చేసిన తూనికలు కొలతల శాఖ

**లక్కిరెడ్డిపల్లి సూర్యవాస్తవం :** మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదామును శనివారం తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ జయదేవ్, నాగరాజులు వారిసిబ్బందితోకలిసితనిఖీనిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రఆహార,పౌరసరఫరాలశాఖమంత్రిఆదేశాలమేరకుగోదాములో ఉన్నటువంటినిత్యవసరసరుకులుచక్కెర,కందిపప్పు,పామ్ఆయిల్ ప్యాకెట్లను తూకాలు వేసి పరిశీలించారు.లబ్ధిదారులకు పంపిణీ చేయు చక్కెర మరియు కందిపప్పు నిర్దేశిత పరిమాణం కంటే తక్కువగా ఉన్నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరంతూకాలువేసేపరికరాన్నిక్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోదాం ఇన్చార్జి మల్లికార్జున బాబు సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ మంత్రి డాక్టర్ డి.ఎల్‌రంద్రారెడ్డిని సన్మానించిన ఖాజీపేట సి.ఐ రామానుజులు



**ఖాజీపేట సూర్య వాస్తవం :** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట మండలంలోగల సి.ఐ రామానుజులు శనివారం రోజున మాజీ మంత్రి డాక్టర్ డి.ఎల్ రవీంద్రారెడ్డి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గంగవరం.ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ - ప్రెస్ మధ్య పీ.ఆర్.ఓ పాత్ర కీలకం

➤ ఎన్నికల సమాచారం అందించడంలో చురుకైన పాత్ర పోషించారు

➤ పోలీస్ పీ.ఆర్.ఓ వడ్డే వెంకటేష్‌ను అభినందించిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

➤ పని తీరు బాగుందంటూ ప్రసంశలు




శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పోలీస్ పీ.ఆర్.ఓ వడ్డే వెంకటేష్

**అనంతపురం క్రైం (సూర్యవాస్తవం) :** పోలీసులు – మీడియా మధ్య వారధిగా ఉంటూ పోలీస్ శాఖ తరపున ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో పీ.ఆర్.ఓల పాత్ర కీలకమని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. పుట్టపర్తిలో పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎస్పీ మాట్లాడారు. శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ శాఖ పీ.ఆర్.ఓగా పని చేస్తున్న వడ్డే వెంకటేష్ ఎన్నికల సమయంలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకుసంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు విలేకరులకు చేరవేస్తూ సమర్థవంతంగా సేవలందించి పోలీస్ శాఖకు మంచి గుర్తింపు రావడంలో వెంకటేష్‌కృషినిఎస్పీ మాధవరెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. అభినందించారు.ఆయన సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందజేశారు. మెమోంటో కూడాబహూకరించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు

తహసీల్దారు మురాషావలి



**సిద్దవటం సూర్య వాస్తవం :** మండలంలోని పెన్నానది పరివా హక ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలుతప్పవని తహసీల్దారు మురాషావలి హెచ్చ రించారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పెన్నానది పరీ వాహక ప్రాంతాల నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమకు ప్రజలు నుంచి ఫిర్యాదులు వస్తున్నా యన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డీఓ వద్ద నుంచి తమకు ఇసుక అక్రమ రవాణా జరకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. దీనిపై గ్రామ సచివాలయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఒక కమిటీ వేస్తున్నామని, పెన్నానదిలో ఎక్కడెక్కడ ఇసుక నిలువలు ఉండేదని కమిటీ నిర్ధారిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు వచ్చేంత వరకు పెన్నానదిలో ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు కే.ఏం షకీల్ షఫీను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** రాష్ట్ర ముతవల్లి అసోసియేషన్ వాక్ఫ బోర్డ్ అధ్యక్షులుగా అనంతపురం అర్బన్ సిసిసి అధ్యక్షులు అల్ హాజ్ కే.ఏం షకీల్ షఫీను నియమించిన సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా అయన నివాసంలో కలసి పూల మలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు షౌకత్ ఖాన్, బాషా, షైక్ నూర్ తదితరులు పాల్గొన్నారు



# తాత్త్విక భేరి మోగించిన కె.వి. రమణా రెడ్డి

### యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్




**మైదుకూరు సూర్యవాస్తవం :** తన స్వతంత్రమ్మైన విచారశక్తితో భగవంతుడు, ఓంకారము, ఆత్మ, ప్రజ్ఞానము, పరమాత్మ వంటి ఆధ్యాత్మిక పదాలకు కొత్త నిర్వచనం చెప్పి విద్వాన్ కె.వి. రమణారెడ్డి తాత్త్విక భేరి మోగించారని యోగి వేమన విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఉద్ఘాటించారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, వ్కెయస్సార్ జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కడప సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటలకు కె.వి. రమణారెడ్డి రచించిన 'ప్రజ్ఞాన ప్రకాశిక' పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా ఆవిష్కర్తగా విచ్చేసిన చింతా సుధాకర్ మాట్లాడుతూ రమణారెడ్డి మొదట 'సాక్షాత్కారం' తర్వాత 'గీర్వాణితిలకం గీతాంజలి' రచించారని, ఇప్పుడాయన రచించిన 'ప్రజ్ఞాన ప్రకాశిక' జ్ఞాన పరిణతికి నిదర్శనంగా చెప్పవచ్చు న్నారు. ఈ గ్రంథంలో ఆయన ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతా లను కక్షుణ్ణంగా పరిశీలించి ఈ త్రిమతాల తాత్త్విక చింతనను చారిత్రిక దృక్పథంతో విశ్లేషించార న్నారు. సభాధ్యకక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మన దేశంలో ప్రారంభం నుండి ఆధ్యాత్మిక ప్రయాణంలో ఎక్కడెక్కడ తప్పటడుగు పడిందో, అసంఘతాలు ఎక్కడెక్కడ చోటుచేసుకు న్నాయో అర్థవంతంగా ఆలోచించి అన్ని వాదాలను సమీక్షించి కాలంలో ఏ వాదం ఏ వాదానికి కారణ మ్కెందో దేని ప్రభావంతో అది పుట్టుకొచ్చిందో మొదల్కెన విషయాలను రమణారెడ్డి నిష్పక్షపా తంగా విశ్లేషించారన్నారు. విశిష్ట అతిథిగా విచ్చే సిన ఆచార్య గురివిరెడ్డిగారి శివారెడ్డి మాట్లా డుతూ ఉపనిషత్తుల ద్వారా మనకు లభించిన మహత్తర తాత్త్విక వారసత్వాన్ని మానవాళి జీర్ణించుకుని, ఆదరించి, ఆచరించి ఉన్నట్లయితే మానవ జీవితం ధన్యమయ్యేదని రమణారెడ్డి చెప్పిన మాటలు అక్షర సత్యాలన్నారు. ఆచార్య మేడిపల్లి రవికుమార్ పుస్తకాన్ని సమీక్ష చేస్తూ ఈనాడు సామాజికుల నాల్కలపైన తరచుగా నలుగుతూ ఉన్న సనాతన ధర్మం, హైందవ ధర్మం, కర్మ సిద్ధాంతం వంటి అనేక అంశాలపై రమణారెడ్డి సుదీర్ఘ వివరణలు ఇచ్చారని అలాగే సాంఖ్యవాదం, ఆస్తికవాదం, నాస్తికవాదం, చార్వాకం, జ్కెన బౌద్ధ మతాలు, శూన్యవాదం, ద్వైతాద్వైత విశిష్టాద్వైతాలు మొదల్కెన అంశాలను శాస్త్రీయంగా ఆలోచించి చక్కని వివరణ ఇచ్చార న్నారు.గజ్జల అశోక్ రెడ్డి గీర్వాణితిలకం గీతాంజలి పుస్తకాన్ని పరిచయం చేస్తూ రవీంద్ర నాథ ఠాగూరు బెంగాలీలో రాసిన గీతాంజలికి ఎన్ని అనువాదాలు, వ్యాఖ్యలు ఉన్నా రమణారెడ్డి తన గీర్వాణితిలకం గీతాంజలిలో రవీంద్రుని హృదయ భాషను ఆవిష్కరించరాని అలాగే పరమాత్మ ప్రేమతత్వాన్ని ప్రకృతిలో ప్రతిచోటా వెతికి పట్టుకునే ప్రయత్నం చేశాడని, ప్రకృతికి సంబంధి ంచిన ఆధ్యాత్మిక సత్యాలను భారతీయ తాత్త్విక అంశాలకు అనుసంధానం చేస్తూ రాశారని అన్నారు. ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర రెడ్డి మాట్లా డుతూ భౌతిక భావవాదాల సంఘర్షణ సమాజాన్ని ఎలా ప్రభావితం చేసిందో రమణారెడ్డి ఉద్బోధిం చారని అన్నారు. లయన్ కె. చిన్నప రెడ్డి మాట్లాడుతూ రామా యణంలో రాముడు ఉత్తమ మానవ విలువలకు, భాగవతంలోకృష్ణుడు ఉత్తమ జ్ఞానానికి నిర్దేశికులని రమణారెడ్డి చెప్పిన మాటలు అక్షరసత్యాలన్నారు. రచయితకె.వి.రమణారెడ్డిస్పందిస్తూ ఆస్తికవా దానికి,అద్వైతవాదానికి ఎప్పుడూ పొత్తుకుదరదని, జ్ఞాన విషయంలో గానీ, మోక్ష విషయంలో గానీ రెండింటికీ సామ్యం లేదని ఆధ్యాత్మికంలో ఉండే జ్ఞానమంతా ఆత్మకు సంబంధించినదని అన్నారు. డా. భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి సభాసమన్వయం చేశారు. రచయిత రమణారెడ్డిదంపతులనుసంస్థసభ్యులు, బంధు వులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోపసుపులేటి శంకర్, ఎ. రామాంజుల రెడ్డి,కల్లూరుబాలయల్లారెడ్డి,డా.వెల్లాల వేంకటేశ్వ రాచారి,భూపతిరాయల్,ఆధ్మాత్మిక చింతనాపరులు, సాహితీవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అందం నుండి ఆరోగ్యం దాకా.. మొలకలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు



**దువ్వూరు, సూర్య వాస్తవం :** ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు వ్యాయామం చెయ్యాలి. శారీరక శ్రమ లేకుంటే ఆరోగ్యంగా ఉండటం సాధ్యం కాదు.ఇకతినవలసినవాటిలోకూడా ఆరోగ్యాన్నిచ్చేవే ఎంచు కోవాలి. మొలకలలో పోషకాలు ఫుల్ ఆరోగ్యం కోసం మనం తినాల్సిన వాటిలో ముఖ్య మైనవి మొలకలు. ప్రతిరోజు ఉదయం అల్పా హారం గానో, లేక సాయంత్రం చిరుతిండి గానో మొలకలు తినడం అలవాటు చేసుకుంటే చాలా మంచిది. మొలకలలో మన శరీరానికి కావలసిన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మన శరీరానికి అవసరమైన వివిధ రకాల విటమిన్లతో పాటు, పొటాషి యం, మెగ్నీషియం, రాగి, ఐరన్ వంటి మినరల్స్ కూడా మొలకల్లో సమృద్ధిగా ఉంటాయి. మొలకలతో ఆరోగ్య ప్రయోజనాలు మొలకలు తినడం వల్ల శరీరంలో ఎర్రరక్త కణాలు గణనీ యంగా పెరుగుతాయి. మొలకలు తినడం వల్ల శరీరానికి కావలసిన విటమిన్ సి లభిస్తుంది. జింకు, ఇనుము, క్యాల్షియం వంటి పోషకాలు కూడా అందుతాయి. మొలకలు శరీరంలోని లో వ్యర్థాలను బయటకు పంపడంలో ఎంతగానో ఉపయోగపడతాయి. జీర్ణవ్యవస్థ పనితీరును మొలకలు మెరుగుపరుస్తాయి. బరువు తగ్గటంలో మొలకల పాత్ర అంతేకాదు శరీర బరువును తగ్గిం చడంలో కూడా మొలకలు సహాయం చేస్తాయి. మొలకలలో ఒమేగా 3ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి రక్తప్రసరణను మెరుగు పరచడంతో పాటు, రక్త ప్రవాహంలో ఉండే చెడు ఐకొని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కీలక భూమిక పోషి స్తాయి.మొలకలవల్లకంటిఆరోగ్యం మెరుగు పడు తుంది. మొలకలు తింటే గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. మెదడు పనితీరు మెరుగ్గా ఉంటుంది. మొలకలతో ఒత్తిడి దూరం మొలకలు తినడం వల్ల రక్తం సరఫరా సాఫీగా సాగడం మాత్రమే కాకుండా, శరీరం ఉత్తేజంగా కూడా ఉంటుంది. మొలకలు జుట్టుకు, చర్మానికి కూడా ప్రయోజనా లను చేకూరుస్తాయి. మొలకలు చర్మ సౌందర్యాన్ని పెంచుతాయి. మొలకలు ఒత్తిడి తగ్గిం చడానికి ఉపయోగపడతాయి. రోగనిరోధక శక్తిని మొలకలు గణనీయంగా పెంచుతాయి. మొలకలు తినడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండడంతో పాటు,మనజీవనశైలిలో మార్పులు, మన శరీరంలో ఉత్తేజాన్నికచ్చితంగా గమనించగలం అన్ని గ్రామీణ ప్రాంత పెద్దలు, శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.



## ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** నియోజక వర్గం పామిడి మండలం సొరకాయ లపేట గ్రామ స్తుల ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూ రు జయరాం.గెలిస్తే మా గ్రామంలో ఉన్న దేవాలయాలకు పూజలు చేయించి 101 టెంకాయ కొడతారని మొక్కు కున్నారు. ఆ ముక్కు తీర్చుకునే దానికి టిడిపి నాయకులు గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వరుని ఆహ్వానించారు కార్యకర్తల ఆహ్వానం మేరకు ఈశ్వర్ గ్రామానికి శనివారం. వచ్చినం దుకు తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఈశ్వర పలు దేవాలయాల్లో పూజలు చేసి నూట ఒక్క టెంకాయ సమర్పించుకున్నారు అన తరం ఈశ్వర్ మాట్లాడుతూ మా కుటుంబంపై ఇంత అభిమానం చూపినందుకు. ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే మీలాంటివారు కా ష్టపడితేనే.మేముగెలిచాము. కష్టపడిన వారందరికీ కచ్చితంగా వ్యాయం. జరుగుతుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో. ముసలి రెడ్డి ఆనంద్ జై కుమార్ రామాంజనేయులు. బి మోహన్ కృష్ణ. తిమ్మప్ప శ్రీరాములు. తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## మట్లిరాజుల కోటలో శిల్పకళా సంపద అద్భుతం

### మట్లిరాజుల కోటను సందర్శించిన హర్యానా, పంజాబ్ హై కోర్టు జడ్జిలు



**సిద్దవటం సూర్య వాస్తవం :** సిద్దవటం మట్లిరాజుల కోటలో శిల్పకళా సంపద అద్భుతంగా ఉందని హర్యానా హై కోర్టు జడ్జి జస్టిస్ సురేంద్ర గుప్తా, పంజాబ్ హై కోర్టు జడ్జి జస్టిస్ అంకిత లు తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం మట్లిరాజుల కోటను శనివారం వారు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు మొదటి మండపం, దంకానగర్, రెండవ మండపం, దెబ్బతిన్న నంది విగ్రహం, బయల్పడిన శివలింగం, కామాక్షి గుడి, పరకోటలోని సయ్యద్ షా బిస్మిల్లా - షా - ఖాద్రి దర్గా, పెన్నానది ప్రవాహన్ని తిలకించారు. రాణి స్నానపు తొట్టి, రాణి మహల్, రాజ మహల్ వంటివి సందర్శించారు. కోటలో కట్టడాలు నాటి రాజుల పరిపాలనకు చిహ్నంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం పురాతత్వ కట్టడాలను పరిరక్షించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కోర్టు సిబ్బంది, సిద్దవటం కోర్టు సిబ్బంది, పోలీసులు, కోట సిబ్బంది పాల్గొన్నారు.



## యువరచయితలకు చక్కని అవకాశం - జింకా

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** విజయవాడలో డిసెంబర్ నెలలో జరిగే జాతీయ తెలుగు యువ రచయితల సమ్మేళనానికి 40 సంవత్సరాలలోపు యువతకు చక్కని అవకాశం కల్పిస్తున్నట్లు కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్లో 28,29వ తేదీల్లోజరగబోవు జాతీయ తెలుగు యువ రచయితల సమావేశాల్లో రెండు రోజుల శిక్షణ శిబిరంలో పాల్గొన్నందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ శిక్షణ శిబిరంలోపద్య రచన,వచన కవిత, నవల, గేయము, నాటకము, వ్యాసరచన మొదలగు ప్రక్రియలో ప్రసిద్ధ రచయితలతో శిక్షణ ఇప్పించడమే కాకుండా కవి సమ్మేళనాలలో పాల్గొని ప్రశంసా పత్రము జ్ఞాపిక, సత్కారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సాహిత్య అభిలాస గల యువకులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ప్రధాన కార్యదర్శి, జి.వి.పూర్ణచంద్ ని 9440172642 సంప్రదించాలని కోరారు.

## పౌర్ణమి సందర్భంగా హెూమాలు

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పౌర్ణమి సందర్భంగా పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, చండీ మహా హెూమములుదేవాలయంలోఈవోఅండ్అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీ, చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములువేదపాఠశాలగురువు,వారిశిష్య బృందంతో ఘనంగా నిర్వహించారు.






# ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరించబడు

## - తహసీల్దార్ ప్రకాష్ బాబు

**చెన్నూరు, సూర్య వాస్తవం:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుండి వ్యాధులు స్వీకరించి ఫిర్యాదుదారులకు నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించబడుతుందని తాసిల్దార్ ప్రకాష్ బాబు తెలిపారు, శనివారం ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు 24 వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి తాసిల్దార్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( గ్రీవెన్స్ సెల్) ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించబడునని ఆయన తెలిపారు, కావున మండల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తాసిల్దార్ కార్యాలయమునకు వచ్చి తమ ఫిర్యాదులు తాసిల్దార్ వారికి అర్జీ రూపంలో తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోగలరని ఆయన తెలిపారు, అలాగే ప్రతి సోమవారం కార్యాలయం నందు అన్ని శాఖల అధికారులు హాజరవుతారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని ఆయన తెలియజేశారు..

# కుప్పకూలిన కల్వర్టు

**గూడూరు సూర్య వాస్తవం:** గూడూరు మండలం వేములపాలెం, విందూరు గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై శనివారం కల్వర్టు కుంగిపోయింది. దీంతో ఆ మార్గం గుండా రాకపోకలు స్తంభించాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కల్వర్టు కూలిపోవడంతో ఎగువనున్న సుమారు 8 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఆర్ అండ్ బి అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రత్యామ్నయం రోడ్డు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఏఈ మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ మార్గం గుండా అధిక బరువు లోడులతో వాహనాలు వెళ్లడం వలన కల్వర్టు కూలిందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

# శ్రీవారి ఆలయంలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల సూర్య వాస్తవం:**తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞాన వైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు సన్మానం



**దువ్వూరు, సూర్య వాస్తవం :**మండల కేంద్రమైన దువ్వూరు గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న కాళికాలయం నందు భజన కళాకారులను ఘనంగా సన్మానించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . శనివారం ఆలయ పునర్నిర్మాణ కర్తలు పోలు రామలక్షుమ్మ, డాక్టర్ ఏ. తిరుమలరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దువ్వూరు గ్రామంలోని శ్రీప్రసన్న కాళీకాలయం,నాగేంద్ర స్వాముల దేవాలయం నందు దువ్వూరు పరిసరాల గ్రామ భజన కళాకారులను సన్మానించారు. ఉదయం నుంచి కాళికా అమ్మవారిని వివిధ రకాల పూలతో పూజించారు. వచ్చిన భక్తులు అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు రామలక్ష్మమ్మ ,తిరుమలరావు లు మాట్లాడుతూ మన గుడిలో ఎన్నో సంవత్సరాలుగా భజనలు చేస్తుండడం వలన, మన గుడి దివ్య శక్తులతో పురోగతించినదని తెలిపారు. కళాకారులు భక్తి పాటలతో దేవాలయం అభివృద్ధి చేశారన్నారు. కళాకారులను గుర్తించి వారి కి చిరుకానుకగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అని వారు తెలిపారు.



# మున్సిపల్ స్టేడియం డెవలప్ మెంట్ పనులను పరిశీలించిన కమిషనర్

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా గాంధీ ప్లాజా, మున్సిపల్ స్టేడియం డెవలప్మెంట్ వర్క్, మహాప్రస్థానం, పోలీస్ కాలనీ, శ్రీ కృష్ణదేవరాయలు కాలనీ లను ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు. గాంధీ ప్లాజా నందు జరుగుచున్నటువంటి పనుల పరిశీలించిన గౌరవ కమిషనర్ గారు ప్లాజా ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిస్ట్ ఫౌంటెన్, లైటింగ్ పోలీఏర్పాటు పనులను పరిశీలించి ఎలక్ట్రికల్ కనెక్షన్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్లాజా నందు గ్రీనరీ ఏర్పాటు కొరకు మొక్కలను ముందుగానే సమకూర్చుకొని అనంతరం ప్లాంటేషన్ చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచనలు ఇచ్చారు. బెడ్ వర్క్ పరిశీలించి లెవెల్స్ ప్రకారం బెడ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా నాణ్యత లోపాలు లేకుండా పనులను చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగా అధికారులను ఆదేశించారు. 2 వారాలలో గాంధీ ప్లాజా సిద్ధం చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ స్టేడియం నందు హాకీ గ్రౌండ్ ఏర్పాటు పనులను పరిశీలించిన గౌరవ కమిషనర్ గారు వెట్ మిక్స్, ఏర్పాటు పనులను పూర్తి చేయాలని సూచించారు. అవసరమగు మెటీరియల్ ముందుగానే సమాకుర్చుకోవాలని సూచనలను ఇచ్చారు. సోమవారం నాటికి క్వాలిటీ సర్టిఫికెట్ సబ్మిట్ చేయు విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగా అధికారులను ఆదేశించారు. హాకీ గ్రౌండ్ చుట్టూ ఫెన్సింగ్ మరియు స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ వారికి మరియు అధికారులకు సూచనలను ఇచ్చారు. గ్యాలరీ ఏర్పాటు పనులను వేగంగా పూర్తి చేయాలనీ సూచించారు. గ్యాలరీ యొక్క ప్లాస్టింగ్ పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. స్కేటింగ్ రింగ్ నందు వెట్మిక్స్ ఏర్పాటు చేసి % దీవీ, దీజ% వేయాలని సూచించారు. పనులను వేగవంతం



చేయాలనీ వారం రోజులలో స్కెటింగ్ రింక్ పనులను పూర్తి చేయని ఎడల వారిపై చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. 3 వ డివిజన్ వైయస్సార్ పోలీస్ కాలనీ నందు శానిటేషన్ వారి యొక్క విధులను పరిశీలించి రోడ్ స్లీపింగ్ చేయించాలని అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. 12వ డివిజన్ కి సంబంధించి శ్రీకృష్ణదేవరాయలు కాలనీ నందు సందర్శించిన గౌరవ కమిషనర్ గారు మధ్యాహ్న సమయంలో గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసుకొని రోడ్లు స్లీపింగ్, పిచ్చి మొక్కలను తొలగించడం అదేవిధంగా వీక్ ఎండ్ ల్యాండ్ నందు ఉన్నటువంటి కంప చెట్లను తీయించే విధంగా చర్యలు చేపట్టాలని సాన్దేషన్ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఒక క్లాప్ ఆటో ప్రతి ట్రిప్ నందు 750 కేజీలు గార్బేజ్ కలెక్షన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారు లకు సూచనలను ఇచ్చారు. శ్రీకృష్ణదేవరాయలు కాలనీ నందు డ్రాయిన్ క్లీనింగ్ వెంటనే చేయించే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ సిబ్బందికి పలు విధమైన సూచనలను ఇచ్చారు. శ్రీకృష్ణదేవరాయలు కాలనీ నందు గ్యాస్ పైప్ లైన్ కోసం చేసినటువంటి రోడ్డు డ్యామేజీని రిస్టోర్ చేయు విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కార్యకర్తని పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి సూర్య వాస్తవం:**పామిడి పట్టణం లో 20వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త రమేష్ గౌడ్ కాలికి దెబ్బ తగిలి ఎముక ఫ్రాక్చర్ కావడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు.గుమ్మనూరు జయరాం తనయుడు యువ నాయకుడు.గుమ్మనూరు ఈశ్వర్.పామిడి పట్టణంనందు రమేష్ గౌడ్ ఇంటికి వెళ్లి రమేష్ గౌడ్ని పరామర్శించి గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తకు ఎవరిక కష్టం వచ్చినా గుమ్మనూరు.కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాసులు రెడ్డి. కరూర్ శివశంకర్. కోడి పెట్లు లక్ష్మన్న.హమాలి గోపాల్.శ్రీరాములు.మరియు మండల తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పౌర్ణమి సందర్భంగా కుంకుమార్చన

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక పాత మార్కెట్ లో వున్న శ్రీ లలితాదేవి, రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) ఆలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా ఆలయ మూలవిరాట్టులైన రతనాల వెంకటేశ్వర స్వామి, లలితాదేవికి విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.

# డబ్బుకోసం గింజుకుంటున్న ల్యాబ్ టెక్నీషియన్లు

**- ఆవేదనకు గురి అవుతున్న పేదలు, చోద్యం తిలకిస్తున్న అధికారులు**

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)** రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్లు యదేచ్చగా రోగుల వద్ద జలగల్లాగా పిండి పిండి పిప్పి చేస్తున్నారని స్థానిక ప్రజలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా ఆవేదన వ్యక్తం చేస్తూ విలపిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి ఒక ఆసుపత్రి నందు కూడా డాక్టర్లు ల్యాబులలో రక్త పరీక్ష లేనిదే మందులను రాయలేక ఉన్నారు.కేవలం డబ్బు దండు కోవడం కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు.గత 30 సంవత్సరాల క్రితం ఇలాంటి ల్యాబులు ఇన్ని లేవని గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోపణ. అయితే అదే కోవలో ప్రతి ఆసుపత్రి నందు ఒక్కొక్క రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసి రోగుల వద్ద విపరీతంగా డబ్బును దండుకుంటున్నారు. అదేవిధంగా ఆ టెక్సేషన్లు విద్యార్హత కలిగి ఉన్నారా లేదా అన్న పరిస్థితులు కూడా లేక పోలేదు ,అన్ని ప్రాంతాలలో రోగులు అనుమానాలను రేకిపిస్తున్నారు. ముఖ్యంగా అత్యంత విలువైన రక్తపరీక్షలను కొంతమంది నకిలీ సంబంధిత పత్రాలతో పరీక్షలు నిర్వహిస్తున్నారని కూడా అంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగుల వద్ద విపరీతమైన లాభాలను టెక్నీషియన్లు గుంజుకుంటున్నారు.ఈ విషయంలో విచారణ చేపట్టే ఏ ఒక్క అధికార కూడా ఎక్కడ కనిపించే పరిస్థితి లేదు. ముఖ్యంగా మలేరియా, టైఫాయిడ్ కొలెస్ట్రాల్ ,బీపి , షుగర్ తో పాటు పలు రకాల వ్యాధులను నిర్ధారించే ఒక రకంగా పరీక్షలు మరో పలు రకాల రక్తపరీక్షలకు వందలాది రూపాయలు కూడా దండుకుంటున్నారు .దీనిపై గ్రామీణ ప్రాంత ప్రజలు ఆసుపత్రికి అయ్యే ఖర్చు ల్యాబ్ టెక్నీషియన్లు మొత్తం ఇచ్చేసి మరో మారు ఆసుపత్రికి వచ్చే పరిస్థితులు కో కోల్ల లుగా జరిగాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కోడూరు పట్టణంలో ఉన్న రక్త పరీక్షల కేంద్రాలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య తనిఖీ అధికారులు చొరవ చూపి నిర్ణీత రేట్లను అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోడూరు ప్రాంత ప్రజలు అధికారులకు విన్నపంగా వివరిస్తున్నారు.